మినీ రిజర్వాయరుగా తీర్చిదిద్దుతా

నందిగాం : మండలంలోని రైతుల ప్రధాన జీవన్ వనరైన సీతాసాగరాన్ని మినీ రిజర్వాయరుగా తీర్చిదిద్దుతామని వంశధార ఎస్ఇ పి.వి.తిరుపతిరావు అన్నారు. ఈ మేరకు ఇఇ శేఖర్‌బాబుతో కలిసి సాగరాన్ని గురువారం పరిశీలించారు. ఇటీవల జన వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వ్యవసాయ మంత్రి కింజరాపు అచెన్నాయుడు మదన గోపాల సాగరాన్ని పరిశీలించి అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు సీతాసాగరాన్ని పరిశీలించారు.

పరిశీలిస్తున్న ఎస్ఇ తిరుపతిరావు

- వాడవాడలా రెపరెపలాడిన అరుణ పతాకం
- ర్యాలీలు, పతాకావిష్కరణలతో హోరెత్తిన సిక్కోలు
- ఘనంగా కార్మిక దినోత్సవం

ఊరూరా ఉత్సాహమే

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, విలేకరులు

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లావ్యాప్తంగా అరుణ పతాకం రెపరెపలాడింది. పైడిభీమవరం, రణస్థలం, ఎచ్చెర్ల, పలాస పారిశ్రామికవాడలతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ర్యాలీలు, పతాకావిష్కరణలు చేపట్టారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు తదితర యూనియన్ల ఆధ్వర్యాన వాటి అనుబంధ సంఘాలు, పారిశ్రామికరంగ కార్మికులు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా కార్యకర్తలు, రైస్, జీడి, భవన నిర్మాణ కార్మికులు, బిఎస్ఎన్ఎల్, హమాలీలు మే డే ఉత్సావాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీకాకుళం నగరంలో సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు భారీ ర్యాలీ చేపట్టారు. స్థానిక డైమండ్ పార్కు నుంచి జి.టి రోడ్డు మీదుగా ఏడురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు భవన నిర్మాణ కార్మికులు చేసిన కర్రసాము ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడవునా ప్రజలు తిలకించారు. సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూరి మాట్లాడుతూ కార్మికుల త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని ఇతర హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. కార్పొరేట్లు, పెట్టుబడిదారులు తమ లాభాలను పెంచుకునేందుకు రోజుకు 12, 14 గంటలు పనిచేయాలని చెప్తుండడం అన్యాయమని, దీనిని అంతా వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. మేడే స్ఫూర్తితో బిజెపి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పలు ప్రజా, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, పెన్షనర్స్ సంఘాల నాయకులు ర్యాలీకి హాజరై సంఘీభావం తెలిపారు. సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఎం.ఆదినారాయణమూర్తి, యుటిఎఫ్, జెవివి, పోస్టల్ యూనియన్, బిఇఎఫ్ఇ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మేడే స్ఫూర్తితో 20 దేశవ్యాప్త సమ్మె

మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈనెల 20న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలోని సిపిఎం కార్యాలయంపై అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని జెండాలు దేశం, రాష్ట్రం దాటితే కనిపించవని, ఎర్రజెండా మాత్రం ప్రపంచవ్యాప్తంగా అన్ని ఖండాల్లోనూ ఎగురుతోందన్నారు. బిజెపి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్తకోట అప్పారావు, ఎం.ప్రభాకరరావు, గోవర్ధనరావు, ఎ.లక్ష్మి, ఎం.ఆదినారాయణ, ఎల్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. రణస్థలం మండలం పైడిభీమవరం పారిశ్రామిక ప్రాంతంలో అరబిందో ఫార్మా, డా.రెడ్డీస్ లేబొరేటరీస్, శ్యామ్‌పిస్టన్స్ ప్లాంట్-2, ఫ్రింజ్ లేబొరేటరీస్ పరిశ్రమల వద్ద మేడే జెండాలు ఆవిష్కరణ చేసి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణ కోసం, కార్మిక వ్యతిరేక లేబర్

కోడ్‌ల రద్దు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గాన్ని, ప్రజలను విభజించే ప్రయత్నాలను ఐక్యంగా ఓడించాలని కోరారు. కార్యక్రమంలో పలు పరిశ్రమల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- శ్రీకాకుళం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మికులు నిర్వహించిన మే డే ప్రదర్శనకు సంఘీభావం తెలిపారు.
- రిమ్స్‌లో పతాకాన్ని సిఐటియు సీనియర్ నాయకులు కె.శ్రీనివాసు ఆవిష్కరించారు. అనంతరం రిమ్స్ ప్రాంగణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. బదిలీపై వెళ్తున్న రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ షకీలాను సత్కరించారు. కార్యక్రమంలో ఎపి కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు, రిమ్స్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బి.మురళి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో ప్రజానాట్యమండలి కళాకారులు రామచంద్రరావు, ఎస్.శ్రీనివాసరావు ప్రదర్శించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి.

టిఎన్‌టియుసి ఆధ్వర్యాన శ్రీకాకుళం నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో నిర్వహించిన మేడే వేడుకలు, ర్యాలీలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఎఐటియుసి ఆధ్వర్యాన మున్సిపల్ కార్యాలయం ఎదుట జెండాను ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షణ్ముఖరావు, నాయకులు తిరుపతిరావు ఆవిష్కరించారు. ముత్యాలమ్మ మార్కెట్, ఆర్.టి. సి కాంప్లెక్స్ వద్ద, పొట్టి శ్రీరాములు మార్కెట్ పాత బస్టాండ్, అరసవిల్లి సివిల్ సప్లై కార్యాలయం వద్ద హమాలీ యూనియన్ల ఆధ్వర్యాన జెండాలను ఆవిష్కరించి మేడే వేడుకలను నిర్వహించారు.

- ఆమదాలవలస పట్టణంలోని వేర్ హౌస్ గోడౌన్, మున్సిపల్ కాంప్లెక్స్ సముదాయం, మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్ వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, బొడ్డేపల్లి జనార్ధనరావు, పి.లతాదేవి జెండాలను ఎగురవేశారు. అంగన్వాడీ, ఆశా, మున్సిపల్ వర్కర్స్, విఆర్ఎల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- లావేరులో జెండా ఆవిష్కరణ చేసి సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.
- కొత్తూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన ప్రదర్శన, పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వ్య.కా.స జిల్లా

సిపిఎం కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న గోవిందరావు

రణస్థలం : మాట్లాడుతున్న అమ్మన్నాయుడు

రణస్థలం : మాట్లాడుతున్న తేజేశ్వరరావు

అధ్యక్షులు సిర్ల ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు డి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

- ఎల్ఎన్ పేటలో సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.
- మెళియాపుట్టి మండలంలోని చాపరలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.సూరయ్య, పోలాకి ప్రసాదరావు పతాకాన్ని ఆవిష్కరించారు.
- పాతపట్నంలో సిఐటియు నాయకులు సూరయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. పలు సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.
- నరసన్నపేటలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన మే డే వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆదివారం పేటలో ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ వర్కర్స్ యూనియన్, అమ్మ మినీ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్.సురేష్‌బాబు, వై.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు. ట్యాక్సీ యూనియన్ ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘ గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్ జెండా ఆవిష్కరణ చేశారు.

శ్రీకాకుళం నగరంలో ర్యాలీలో పాల్గొన్న కార్మికులు

- వజ్రపుకొత్తూరు మండలం బెండిలో సిఐటియు సీనియర్ నాయకులు వెంకట్రావు పతాకావిష్కరణ చేశారు. వీధుల్లో ఎరుపు బెలూన్లు, ఎర్రజెండాలతో ర్యాలీ నిర్వహించారు. మండలంలోని పలుచోట్ల పతాకావిష్కరణ కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు ఎన్.మోహనరావు, బి.సుగుణావతి, ఎన్.భైరాగి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.భూపతితో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.
- టెక్కలిలో ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి సిఐటియు నూతన కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అక్కడ పతాకా విష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు నంబూరి షణ్ముఖరావు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యాన అంబేద్కర్ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. యుటిఎఫ్ ఆధ్వర్యాన పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు పాలవలస ధర్మారావు, కుప్పిలి కామేశ్వరరావులు ఆవిష్కరించారు.
- పలాసలో కాశీబుగ్గ పాతబస్టాండ్ ఆవరణలో పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, యుటిఎఫ్ నాయకులు బి.చిట్టిబాబు, ఎన్‌జిఒ సంఘ నాయకులు బి.గోపాల్, పలు యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు. లేబర్ కాలనీలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన కార్మికుల పిల్లలను సత్కరించారు. కార్యక్రమంలో కాష్యూ లేబర్ యూనియన్ అధ్యక్షులు శిష్టు గోపి, అంబటి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. మామిడిపల్లిలో ప్రగతిశీల కార్మిక సమాఖ్య అధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. కాశీబుగ్గ జన జాగతి కార్యాలయంలో మేడే వేడుకలు నిర్వహించారు. నిర్వహించారు. పలాస ఎల్ఐసి కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జె.మదన్, మల్లా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నిర్వహించిన పతాకావిష్కరణలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

- రణస్థలం మండలంలోని యునైటెడ్ బేవరీస్ పరిశ్రమలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపిటిసి, యుబి కార్మికుడు టొంపల సంజీవరావుని సత్కరించారు.
- పొందూరులో సింహాద్రి ఇండేన్ గ్యాస్ గొడౌన్, శ్రీరాజ్యలక్ష్మి పోల్స్, శ్రీ రాజ్యలక్ష్మి పవర్ ఇన్‌ఫ్రా, వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద పతాకావిష్కరణలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, ఆయా యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మేడే పతాకావిష్కరణ కార్యక్రమంలో వ్య.కా.స నాయకులు కె.అప్పలనాయుడు, సిఐటియు నాయకులు బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

- నందిగాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో సిపిఎం నాయకులు పి.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.
- సంతబొమ్మాళి మండలంలోని పలుచోట్ల ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి ఎల్లయ్య, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరు : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

లావేరు : మాట్లాడుతున్న రమణ

ఆమదాలవలస : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి కార్యాలయంలో...

ఎచ్చెర్ల మండలం కుశాలపురం ఇండస్ట్రియల్ ఏరియాలోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయం వద్ద పతాకాన్ని సిఐటియు సీనియర్ నాయకులు బి.కృష్ణమూర్తి ఆవిష్కరించారు. కార్మిక దినోత్సవ విశిష్టతను వివరించారు. సర్క్యులేషన్ ఎగ్జిక్యూటివ్ సింహాచలం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి కార్యాలయం వద్ద మాట్లాడుతున్న కృష్ణమూర్తి

పాతపట్నం : మాట్లాడుతున్న నాయకులు

నరసన్నపేట : మాట్లాడుతున్న సురేష్‌బాబు

పలాస : జెండాను ఆవిష్కరిస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

కార్యదర్శిపై కలెక్టర్ ఆగ్రహం

శ్రీకాకుళం: జి.సిగడాం మండలం వాండ్రంగిలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో పింఛనుదారుల వద్దకు స్వయంగా వెళ్లి పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారులపై అక్రమ కట్టడాలు, కాలువల్లో అడ్డంకులపై దృష్టిసారించారు. వాటిని తొలగించాలంటూ సంబంధిత లబ్ధిదారులకు నోటీసులు ఇవ్వాలని కార్యదర్శి గౌరీశంకరరావుకు ఆదేశించారు. రహదారులపై ఇంటి సామగ్రి పెట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించొద్దని సూచించారు. ఉపాధి హామీ కింద చేపట్టిన ఇంకుడు గుంతల పనులను పరిశీలించారు. ప్రతి ఇంటి ముందూ గుంతల నిర్మాణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఎపిఒ సత్యనారాయణకు సూచించారు. గ్రామ పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఉద్యోగి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమర్థవంతంగా సేవలందించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాకేటి నాగరాజు, ఎంపిటిసి బూరాడ శ్రీదేవి, బూరాడ వెంకటరమణ, తహశీల్దార్ ఎం.శ్రీకాంత; ఎంపిడిఒ రామకృష్ణ, ఎఇఇలు కుసుమ, సత్యనారాయణ, ఎపిఎం రెడ్డి రామకృష్ణంనాయుడు పాల్గొన్నారు.

కార్యదర్శితో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

కోర్టు కానిస్టేబుల్ సస్పెన్షన్

- రూ.పది లక్షల నగదు, 6.5 తులాల రికవరీ బంగారం సొంతానికి వాడిన వైనం
- తప్పుడు పత్రాలు సృష్టించిన నారాయణరావుపై కేసు నమోదు

ప్రజాశక్తి - పలాస

పలాస కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జె.నారాయణరావును సస్పెండ్ చేస్తూ ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎనిమిదేళ్లుగా కోర్టు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నారాయణరావు, కక్షిదారులకు రికవరీ ఇవ్వాల్సిన నగదు, బంగారాన్ని తన సొంతానికి వాడుకోవడంతో ఆయనపై కేసు నమోదు చేశామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం క్రైమ్ నంబరు 353/23 కేసుకు సంబంధించి రూ.పది లక్షలు కక్షిదారునికి రికవరీ ఇవ్వాల్సి ఉండగా, ఇచ్చినట్లుగా తప్పుడు పత్రాలు చూపించి నారాయణరావు సొంతానికి వాడుకున్నారు. మరో రెండు కేసుల్లో ఐదు తులాల బంగారం, మరో కేసులో తులన్నర బంగారం కక్షిదారులకు ఇవ్వకుండా వాడుకున్నారు. కక్షిదారులు రికవరీ నగదు, బంగారం రావాల్సి ఉందని కోర్టును ఆశ్రయించారు. ఆయా కేసులకు సంబంధించిన నగదు, బంగారాన్ని కానిస్టేబుల్ నారాయణరావు ద్వారా కోర్టుకు పంపించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. కక్షిదారులకు రికవరీ నగదు, బంగారం అందలేదని కోర్టు చెప్పడంతో, పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తప్పుడు పత్రాలు సృష్టించి కక్షిదారులకు అందించినట్లుగా నారాయణరావు చూపించినట్లు నిర్ధారించారు. వాటిని ఆయన సొంతానికి వాడుకున్నట్లు గుర్తించడంతో కేసు నమోదు చేశారు. దీంతో ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. కానిస్టేబుల్ నారాయణరావుపై పలు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి. వాటన్నింటిపై సమగ్ర దర్యాప్తు చేస్తే మరిన్ని అక్రమాలకు వెలుగుచూసే అవకాశముంది.

సెస్ డబ్బులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

భవన నిర్మాణాల సెస్ డబ్బులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి అన్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ సొమ్ములను ఇతర ప్రభుత్వ శాఖలకు మళ్లించడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన క్లయిమ్స్‌ను నిలుపుదల చేయడంతో వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, తాము అధికారంలోకి వస్తే సెస్ నిధులను వారి సంక్షేమానికే ఉపయోగిస్తామని, పెండింగ్ క్లయిమ్స్ పరిష్కరిస్తామని చెప్పిన టిడిపి కూటమి ప్రభుత్వం పది నెలలు గడిచినా హామీని అమలు చేయలేదని విమర్శించారు. సంక్షేమ చట్టం అమలు కోసం భవన నిర్మాణ యజమానుల నుండి వసూలు చేస్తున్న సెస్ సొమ్ములు రాష్ట్ర ప్రభుత్వం వద్ద వేల కోట్ల రూపాయలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఖజానాపై పైసా కూడా భారం లేకుండానే వారికి సంక్షేమ పథకాలు, క్లయిమ్‌లను పరిష్కరించే వీలుందన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తంగి హరినారాయణ, మంతెన హరనాథ్, పట్టణ అధ్యక్షులు భీమారావు, కార్యదర్శి కరగాన భాస్కరరావు, కోశాధికారి అనుపోజు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

నేరాల నియంత్రణకు చర్యలు

ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - ఎచ్చెర్ల

నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎచ్చెర్ల పోలీస్‌స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణ, రిసెప్షన్, లాకప్, కంప్యూటర్, రైటర్ గదులను పరిశీలించారు. పలురకాల రికార్డులను పరిశీలించి, సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతిరోజూ గ్రామాలను సందర్శించి, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్ఠంగా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజూ విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. పేకాట శిబిరాలపై నిరంతరం దాడులు చేపట్టాలన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, శక్తి యాప్‌పై విస్తృతస్థాయిలో గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

8న జిల్లా గొర్రెల పెంపకందార్ల ఎన్నికలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లాలోని గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఎన్నికలు ఈ నెల 8న జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారి డాక్టర్ పి.రామ్మోహనరావు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి ఈ ఎన్నికలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఎన్నికలు రూలు 22 (బి) అనుసరించి సభ్యులు చేతులు పైకెత్తి చూపే పద్ధతిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలను అనుసరించి ఎన్నికల ఉత్తర్వుల మేరకు ఎన్నికల నోటీసు, ఓటర్ల జాబితాలను పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలోని జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ కార్యాలయం నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్టు వివరించారు. ఓటింగ్ అర్హత గల జిల్లాలోని ప్రాథమిక గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షులందరికీ ఎన్నికల సమాచారం అందజేశామన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు నిబంధనలకు లోబడి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

CHANGE OF NAME

I, Army No.2611530Y, Rank : HAV, **Name : Appalanaidu Gedela, S/o. Gedela Trinadha Rao (Late),** aged about 41 years, residnig at Door No.1-26, Main Street, Ragolu Village & Post, Srikakulam Mandalam and District, State - Andhra Pradesh, Pin-532484.

Have changed my mother Name is **G.Ammanna** and Date of Birth is 15-06-1952 of my mother as per my army discharge book and ECHS Card but Actual name is **Ammanna Gedela** and Date of birth is 01-01-1966 of my mother as per Aadhaar card and PAN Card. vide Affidavit Dated 28-04-2025 before Metta Venkata Satyam advocate and public notary G.O.Ms 509, Srikakulam District, AP State.

దావా సమన్లు

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 160/2024

Between:
కొవ్వూరి విజయ భాస్కర రెడ్డి ...వాది
మరియు
దుగన జగదీశ్వరరావు ...ప్రతివాది

టూ: ప్రతివాది
దుగన జగదీశ్వరరావు,
S/o. మల్లేశ్వరరావు, వయస్సు 34 సం॥లు, హిందూ, జూనియర్ అసిస్టెంట్, O/o. డిస్ట్రిక్ట్ సివిల్ సప్లయ్ ఆఫీస్, శ్రీకాకుళం పట్టణం. శ్రీకాకుళం జిల్లా. శ్రీకాకుళం JCJC.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 06-05-2025 తేదీన పై కోర్టు నందు ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

కోటిపల్లి లోవరాజు,
జి. మల్లేశ్వరరావు,కె. సాయి కిరణ్ కుమార్,
అడ్వకేట్స్, రామచంద్రపురం.
రామచంద్రపురం ది.01-05-2025 సెల్: 9848950994

IN THE HONOURABLE COURT OF THE 1ST ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JFCM AT SRIKAKULAM
OS NO.485/2024

Between :-
Yathirajula Satyanarayana ......Plaintiff
And
Pujari Srinivasa Rao .....Defendant
To
Pujari Srinivasa Rao, S/o.Seethayya @ Seetharam, aged about 45 years, Private employee, R/o.Kesavaraopeta village, SM Puram post, Etcherla mandal, Srikakulam district.

NOTICE

Please take this notice that the above matter is posted to 05/05/2025 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court on **05/05/2025 at 10-30 A.M** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

By court order

D.T.MANI CHANDAN
ADVOCATE FOR Appellants
Fareedupeta village,
Etcherla mandal,
Srikakulam district.

ఎమ్మెల్యేతో యువకులు

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- రణస్థలం

మండల కేంద్రం, జె.ఆర్.పురం పంచాయతీ, వెంకటేశ్వర కాలనీ 6వ వార్డులో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావును యువకులు గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ సోలార్ లైట్స్, వాటర్ ట్యాంకు, సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలు చాలా కాలంగా ఉన్నాయని, గత ప్రభుత్వ పాలనలో పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందన్నారు. రోడ్లు, కాలువలు లేకపోవడంతో వర్షాకాలంలో కాలనీ పూర్తిగా జలదిగ్బంధంలో ఉంటుందని, వర్షంనీరు కాలనీ నుంచి బయటకు వెళ్లకుండా నెలల తరబడి నిల్వ ఉండిపోవడంతో దుర్వాసన సమస్యతో పాటు దోమలు విజృంభించి కాలనీ వాసులు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేసి ప్రజలకు మేలు చేయాలని ఎమ్మెల్యేని కోరారు.

డిఎస్‌సి మోడల్ పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

డిఎస్‌సి మోడల్ టెస్టుకు స్పందన

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గరుడభద్ర షైనింగ్ స్టార్ యువజన సంఘం 25వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం పతాకాన్ని సంఘ అధ్యక్షుడు ఎలుకల సంతోష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి డిఎస్‌సి గ్రాండ్ మోడల్ టెస్ట్ నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మంది వరకు అభ్యర్థులు పాల్గొని పరీక్ష రాశారు. మొదటి బహుమతిగా కె. స్వప్న (శ్రీకాకుళం), ద్వితీయ బహుమతి కె.భారతి (శ్రీకాకుళం), తృతీయ బహుమతి ఎన్.శ్యామల (విజయనగరం) కైవసం చేసుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో నిలిచిన వారికి రూ.10 వేలు, రూ. 9 వేలు, రూ. 8 వేలు నగదు అందించారు. అదేవిధంగా 4,5,6,7,8, 9,10 స్థానాల్లో మజ్జి రామలక్ష్మి, అశ్విని, పి.రామలక్ష్మి, డి.మహేష్, వి.చంద్రకళ, దాసరి ధనలక్ష్మి, అలంకార ఝాన్సీ నిలిచారు. విజేతలకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు బహుమతులను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ, సర్పంచ్ ప్రతినిధి గూడ ఈశ్వరరావు, గాయత్రి విద్యాలయం ప్రిన్సిపాల్ షణ్ముఖరావు, వై.ధర్మారావు, వై.అప్పారావు, ఎస్.జగ్గారావు, గూడ భాస్కరరావు, వై.ఆనందరావు, ఆర్.భాస్కరరావు, అర్లి దానేసు, జగన్, గ్రామ సంఘం కార్యదర్శి చెల్లూరు పాపారావు, యూత్ కార్యదర్శి జి.నగేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందజేస్తున్న మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేత

ప్రజాశక్తి- లావేరు

ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక మార్కులు సాధించిన మండలంలోని మురపాక కెజిబివి విద్యార్థులకు విజయనగరం మాన్సాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు చేతులమీదగా పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కె.కుసుమశ్రీ, ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన సిహెచ్ హేమలతకు రూ. 5 వేలు చొప్పున అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై ఎవరు ఇష్టంగా మక్కువ చూపిస్తారో అటువంటి వారు రాణిస్తారని, భవిష్యత్‌లో ఉన్నతి స్థితికి చేరుకుంటారన్నారు. అనంతరం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బల్ల సుధ, ఉపాధ్యాయులు అభినందించారు.

డాన్సు చేస్తున్న చిన్నారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీకాకుళం: మేడే వేడుకల్లో బాగంగా ఎపి మెడికల్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ సౌజన్యంతో పెద్దరెల్లివీధిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా, వినోద, విజ్ఞానాత్మకంగా సాగాయి. పాటలు, శాస్త్రీయ, జానపద నృత్యాలు, ఆటలు, గ్లాస్ పిరమిడ్, బాల్ గేమ్, మ్యూజికల్ ఛైర్ వంటి విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా నాట్యమండలి కళాకారులు చింతాడ రామచంద్రరావు, శ్రీనివాసు పాడిన పాటలు, పిల్లల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వ్యాఖ్యాతలుగా, విజేత నిర్ణేతలుగా జనవిజ్ఞాన వేదిక వి.శ్రీనివాస్, బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎం.వి.శ్రీనివాస్ వ్యవహరించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, సీనియర్ నాయకులు బి.కృష్ణమూర్తి, కె.సూరయ్య, ఎం.ఆదినారాయణమూర్తి, ఆర్.ప్రకాష్, అల్లు సత్యన్నారాయణ, ఎం.గోపి, ఎపిఎంఎస్‌ఆర్‌యు జిల్లా కార్యదర్శి దేవాది వాసుదేవరావు, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పవిత్ర, పెన్షనర్స్ యూనియన్ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ శిక్షణ ప్రారంభం

బూర్జ: మండలంలోని కె.కె.రాజపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వేసవి శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. మే 1 నుంచి జూన్ 11 వరకు అథ్లెటిక్స్‌లో విద్యార్థులకు శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నామని పాఠశాల హెచ్‌ఎం వై.మాలతి తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తమకు ఆసక్తిగల ఆటల్లో శిక్షణ పొందవచ్చునని తెలిపారు. ఈ శిక్షణా శిబిరాన్ని ఎంఇఒ బి.ధనుంజయరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొరికాన సీతా రామరాజు, మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు బి. అప్పన్న, మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, బి.లక్ష్మీనారాయణ, అశోక్, కోటేశ్వరరావు, జనార్ధన, సూర్యనారాయణతో పాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవి క్రీడలు ప్రారంభిస్తున్న ఎంఇఒ తదితరులు

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

కవిటి : పింఛన్లను పంపిణీ చేస్తున్న విప్ అశోక్

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొరపాం పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పింఛను పెంపుదల చేసి అందించిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంతో రహదారులు నిర్మించి అభివృద్ధి పదంలో నిలిపామన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ తమ్మినేని చంద్రశేఖర్, సర్పంచ్ చేపేన సత్తిరాజు, టిడిపి నాయకులు కోరుకొండ వెంకటరమణ, వండాన ఉదయ్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కవిటి: ఎటువంటి అడ్డంకులు, అవాంతరాలు లేకుండా పూర్తిస్థాయిలో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ తెలిపారు. మండలంలో నూతనంగా మంజూరైన ఏడు పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వితంతు పింఛను కోసం కూడా నెలల తరబడి వేచిచూసే పరిస్థితి ఉండేదన్నారు. కానీ, ఇప్పుడు తక్షణమే పింఛను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, మూడు మండలాల ఎంపిడిఒలు, నాయకులు మణిచంద్ర ప్రకాష్, బెందాళం రమేష్, బార్ల చినబాబు, పొందల కృష్ణారావు, ఆరింగి మధు, ఆరింగి త్రివిక్రమరావు, వాసుదేవ్‌రౌళో, సంతోష్ పట్నాయక్, బెందాళం తిరుమల, బెందాళం సురేష్, ఇఒ వీరభద్రస్వామి పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఆమదాలవలస : వృద్ధురాలికి పింఛను పంపిణీ చేస్తున్న రవికుమార్

పోలాకి : మండలంలోని మబగాంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛనును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక తుంబేసుపేట వీధిలో ఎన్‌టిఆర్ భరోసా పింఛనను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పైల బాబ్జి, సైలాడ సతీష్, సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ : గార మండలం కళింగపట్నం పంచాయతీ కె.మత్స్యలేశం గ్రామంలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని తాళ్లవలసలో ఎన్‌టిఆర్ సామాజిక పింఛన్లను టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ముప్పిడి సుజాత వృద్ధులు, వితంతు, వికలాంగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి విజయకుమారి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బీచ్ ఫెస్టివల్‌కు పక్కాగా ఏర్పాట్లు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలోని బారువ బీచ్‌లో ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్‌ను ప్రతిష్టాత్మకంగా, ప్రజల దృష్టిని ఆకర్షించేలా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి వివిద శాఖల అధికారులతో గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఫెస్టివల్‌కు రాష్ట్ర నలుమూలల నుంచి 70 నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. పలాస ఆర్‌డిఒ వెంకటేష్ ఈ వేడుకలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తారన్నారు. హరిత రిసార్ట్స్‌ను సిద్ధంగా ఉంచాలని, పబ్లిక్ పార్కింగ్, బారికేడింగ్ ప్రణాళికాబద్ధంగా ఉండాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతను శ్రీకాకుళం ఆర్‌డిఒ సాయిప్రత్యూషకు అప్పగించామన్నారు. బీచ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, ఫుడ్ స్టాళ్ల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. బోటు షికార్‌కు భద్రత, ప్రయాణికులకు తక్కువ రుసుంతో అనుభవం ఉన్న వారిని నియమించాలన్నారు. జల క్రీడలను ఉత్తమంగా నిర్వహించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇటీవల నిర్వహించిన ఫెస్టివల్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ, మత్స్య, సివిల్ సప్లయిస్, జిల్లా పంచాయతీ, క్రీడా ప్రాధికార సంస్థల అధికారులకు వేర్వేరుగా బాధ్యతలను అప్పగించారు. ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పర్యాటకులను ఆకట్టుకునే రీతిలో ఉండాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తి

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- పోలాకి

మత్స్యకారుల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని రాజారాంపురంలో మత్స్యకారుల సేవ పథకాన్ని గురువారం ప్రారంభించారు. నరసన్నపేట నియోజకవర్గంలో 1371 మందికి మత్స్యకారులకు మత్స్యకార భరోసాను అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతి కింద రూ.20 వేలు మత్స్యకారులకు అందజేశామని తెలిపారు. వైసిపి ఐదేళ్ల అరాచక పాలనలో చంద్రన్న బీమాను, సబ్సిడీలను రద్దు చేసి మత్స్యకారులకు ద్రోహం చేశారని మండిపడ్డారు. మత్స్యకారుల సేవలో మంచి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఎంపిడిఒ జి.రవికుమార్, మత్స్యకారశాఖ అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగులు

జాప్యం సరికాదు

టెక్కలి: ఫ్యామిలీ పెన్షనర్స్‌కు అందించే సిఎఫ్‌ఎంఎస్ పోర్టల్ నమోదు చేసే ఉత్తర్వుల్లో జాప్యం చేయడం సరికాదని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు అన్నారు. ఈ మేరకు జిల్లా ట్రజరీ అధికారి సి.హెచ్.రవికుమార్‌కి గురువారం టెక్కలిలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన తేదీ ధ్రువీకరణపత్రం నమోదు చేసే అర్హత గల వారికి అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా ఉద్యోగ విరమణ చేసిన వారికి ఎజి నుంచి జిల్లా శాఖకి పంపే పిపిఒలు, స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి త్వరగా పంపించాలన్నారు. కార్యక్రమంలో ప్రదాన హరిశ్చంద్రరావు, కె.ధనుంజయరావు, వల్లభ మల్లయ్య, వీరాస్వామిరెడ్డి నంబూరు భాస్కరరావు, కోరాడ మోహనరావు, రెయ్యి పున్నయ్య, బోడ్డ ఆయ్యబాబు, అనిశెట్టి చిట్టెన్న పాల్గొన్నారు.

పింఛను బాధితుల బైఠాయింపు

కోటబొమ్మాళి: మండలంలోని కమలనాభపురంలో దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మొజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు మూడు నెలలుగా అధికారులు అందజేడం లేదని సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, వైసిపి మండల అధ్యక్షులు సంపతిరావు హేమసుందర్రాజు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు తెలిపారు. ఈ మేరకు బాధిత పింఛనుదారులతో కలిసి ఎంపిడిఒ కార్యాలయానికి గురువారం వెళ్లారు. ఇన్‌చార్జి ఎంపిడిఒ జయంత్‌ప్రసాద్ లేకపోవడంతో డిప్యూటీ ఎంపిడిఒ జె.అనందరావును నిలదీశారు. అనంతరం ఆయన ముందు బైఠాయించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పేడాడ వెంకటరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

బైఠాయించిన పింఛను లబ్ధిదారులు

ఉచిత న్యాయ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- పలాస

ఆర్థిక స్తోమత అంతగాలేని శ్రామిక వర్గానికి ఉచితంగా న్యాయ సాయం చేసేందుకు అవకాశం ఉందని, దీనిని శ్రామికులు వినియోగించుకోవాలని పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి కోరారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న అసంఘటిత కార్మికుల పథకం, ఇండస్ట్రియల్ వర్కర్స్, పారిశ్రామిక కార్మికులకు ఉచిత న్యాయ సహాయం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాద్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ బికేర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్‌రాజ్, న్యాయవాదులు పైల రాజరత్నం, వై.హేమకుమార్, చంద్రశేఖర్, తాండ్ర మురళీమోహన్, జి.ప్రభాకర్, హనుమంతు సుధారాణి, చాపర దివ్య, చిట్టిబాబు, శ్రీనివాసరావు, శ్యామసుందర్, కోర్టు కానిస్టేబుళ్లు, సూపరింటెండెంట్ కృష్ణ పాల్గొన్నారు.

కొత్తూరు : కార్మికులపై యాజమాన్యాలు శ్రద్ధ చూపాలని జూనియర్ సివిల్ జడ్జి కె.రాణి అన్నారు. మండలంలోని జీడి పిక్కల ఫ్యాక్టరీ యాజమాన్యంతో గురువారం విజ్ఞాన సదస్సు నిర్వహించారుర. సమాన పనికి సమాన వేతనం, బీమా, ఇఎస్ఐ సదుపాయాలు కల్పించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావు బాల్య వివాహాల నిరోధక చట్టం, మొబైల్ ఫోను వాడడం వల్ల ఉపయోగాలను, అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో బార్ వైఎస్ ప్రెసిడెంట్ చల్ల రవికుమార్, గవర్నమెంట్ ప్లీడర్ రాడ రాజు, న్యాయవాదులు, యజమానులు రమేష్, త్రినాథరావు, చంద్రబాబు పాల్గొన్నారు.

పలాస : మాట్లాడుతున్న జడ్జి మాధురి

డిసెంబరు 10,12న అంతర్జాతీయ సదస్సు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్' అనే అంశంపై ఈ ఏడాది డిసెంబరు 10, 12 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు వెబ్‌సైట్, పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సదస్సు చైర్గా వ్యవహరిస్తున్న పేర్కొన్నారు. కార్యక్రమంలో కో-చైర్ ఎ.సంతోషకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ బి.వి.రమణ, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, కో-కన్వీనర్లు డాక్టర్ ఎం.వి.రత్నమణి, ఎం.రమణయ్య, ఎం. జయంతి రావు, టి.నరేష్, అసోసియేట్ డీన్ డాక్టర్ కె.వేణుగోపాల్, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, హెచ్‌ఒడిలు పాల్గొన్నారు.

నూతన పుస్తకావిష్కరణ

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఎంబిఎ విభాగంలో ప్రొఫెసర్లుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కొప్పల వేణుగోపాల్, డాక్టర్ డి.విష్ణుమూర్తిలు 'మార్కెటింగ్ స్మాల్ బిజినెస్' అనే పుస్తకాన్ని రచించారు. దీనిని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకం కోసం వివరిస్తూ చిన్నతరహా పరిశ్రమలు, ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలగూర్చి క్షున్నంగా అధ్యయనం చేసి రచయితలు ఈ పుస్తకంలో పొందుపరిచడం వల్ల ఈ రంగంలో ఉన్న వారికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్లు డి. శ్రీరాములు, బి.వి.రమణ, డాక్టర్ బి.శివకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

ఆమదాలవలస: మండలంలోని తొగరాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొని ఇటీవల విడుదలైన ఎస్-ఎస్‌సి ఫలితాల్లో 586 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిన కూటికుప్పల సృజనను వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అభినందించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సృజన భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఉన్నతంగా చదివి నియోజకవర్గానికి, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సృజన తల్లి మండలంలోని కొత్తవలస ఎంపిటిసి. కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్, సృజన తండ్రి, కొత్తవలస ఎంపిటిసి ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశే లక్ష్యం

ప్రజాశక్తి- కవిటి

స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్టు ప్రభుత్వ విప్, బెందాళం అశోక్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభకు కవిటి నుంచి బయలుదేరిన బస్సును గురువారం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో తహాశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి, మణిచంద్రప్రకాష్, బెందాళం రమేష్, బార్ల చినబాబు, పొందల కృష్ణారావు, ఆరింగి మధు, ఆరింగి త్రివిక్రమరావు, బెందాళం తిరుమల కుమార్, సంతోష్‌పట్నాయక్, బాసుదేవ్ రౌళో, ఎపిఎం గోవిందరావు, హౌసింగ్ ఎఇ రఘు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : అమరావతిలో నిర్వహించనున్న పిఎం పర్యటన సందర్భంగా ఇచ్ఛాపురం నుంచి రెండు బస్సులు బయలు దేరింది. ఈ బస్సులను తహాశీల్దార్ వెంకటరావు, ఎంపిడిఒ రామారావులు జెండాలు ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు ఆసి లీలారాణి, కాళ్ల దిలీప్ కుమార్, నందిగాం కోటేశ్వరరావు, ధర్మరాజు, పెద్దిన బాబ్జి, సాడి ఢిల్లి, వెలుగు ఎపిఎం ప్రసాదరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : సిఎం సభకు వెళ్లే బస్సులను టిడిపి మండల అధ్యక్షులు, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్ గౌడ, మాజీ ఎంపిపి సలాన మోహనరావు, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి ప్రతినిధి నంబాల వెంకటరావు, మండల ప్రధాన కార్యదర్శి ఉల్లాన వసంత్, సయ్యద్ సిలార్, భానోజీరావు పాల్గొన్నారు.

పాతపట్నం: అమరావతి పున:నిర్మాణ పనుల ప్రారంభోత్సవ పిఎం సభ విజయవంతానికి మండలంలోని పది బస్సుల్లో కార్యకర్తలు తరలివెళ్లారు.

సరుబుజ్జిలి: రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి హాజరవుతున్న ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ సభకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా బయలు దేరారని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ తెలిపారు. సరుబుజ్జిలి మండల కేంద్రం నుంచి వెళ్తున్న బస్సులకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, ఎంపిడిఒ ఎం.పావని, తహాశీల్దార్ ఎల్.మధుసూదన్, ఎపిఎం, ఇఒపిఆర్‌డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

లావేరు: అమరావతి పున:నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి పిఎం నరేంద్రమోదీ వస్తుండటంతో ప్రభుత్వం జనాలను తరలించే బాధ్యత అధికారులకు అప్పగించింది. ఉపాధిహామీ పథకం కూలీలను తరలించే బాధ్యత అధికారులు చేపట్టారు. సాయంత్రం 5.30 గంటలకు రవాణా శాఖాధికారులు ఓ ప్రైయివేటు పాఠశాలకు చెందిన బస్సు తీసుకు వచ్చి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిలిపి కూలీలకు బస్సు ఎక్కమనగా వారంతా అసంతృప్తి వ్యక్తం చేశారు. తాము స్కూల్ బస్సులో ప్రయాణం చేయమని అధికారులతో వాధించారు. కొంతమంది బస్సు ఎక్కకుండా తమ ఇళ్లకు వెనుతిరిగారు. అధికారులు కొంతమందిని బతిమలాడి బస్సు ఎక్కించారు. అనంతరం ఇఒపిఆర్‌డి విశ్వేశ్వరరావు, వెలుగు ఎపిఎం సుబ్బయ్య నాయుడు, ఎపిఒ రెడ్డి సత్యవతి, డిటి శ్రీనువాసరావు, ఆర్‌ఐ అప్పలరాజు తదితరులు బస్సును ప్రారంభించి అమరావతికి పంపించారు.

శ్రీకాకుళం రూరల్: అమరావతి పున ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల్లోని టిడిపి కార్యకర్తలు పెద్దఎత్తున అమరావతికి బస్సుల్లో బయలు దేరారు.

జెండా ఊపి బస్సు ప్రారంభిస్తున్న విప్ అశోక్

నాటుసారా స్వాధీనం

కవిటి: మండలంలోని బంజు పుట్టుగకు చెందిన బంజు శ్యామారావు వద్ద వంద నాటు సారా కవర్లను స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ మొబైల్ సిఐ జి.వి.రమణ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు బంజుపుట్టుగలో తనిఖీ నిర్వహించి శ్యామారావు వద్ద సరుకు స్వాధీనం చేసుకుని అతన్ని ఇచ్ఛాపురం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటుసారా విక్రయించినా, తయారు చేసినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో మొబైల్ పెట్రోలింగ్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న నాటుసారా

నేడు 'దాచూరి' వర్ధంతి

శ్రీకాకుళం: యుటిఎఫ్ వ్యవస్థాపక నాయకులు, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు దాచూరి రామిరెడ్డి వర్ధంతి శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. మండలస్థాయి నాయకత్వం ఆధ్వర్యాన వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయనకు ఘనమైన నివాళి తెలపాలన్నారు. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చేపట్టనున్న వర్ధంతి కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు.

ఇన్‌ఛార్జి ఎఇగా ధర్మేంద్ర

ప్రజాశక్తి- బూర్జ

మండల గృహ నిర్మాణశాఖ ఇన్‌ఛార్జి ఎఇగా వ్యాపారి ధర్మేంద్ర గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఎఇగా పనిచేసిన కొరికాన లక్ష్మీ నారాయణ బుధవారం పదవీ విరమణ చేయడంతో ధర్మేంద్రకు బాధ్యతలను అప్పగించారు. ఈయన ఆమదాలవలసలో పని చేస్తున్నారు. ఈయన పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

ధర్మేంద్ర, హౌసింగ్ ఎఇ

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

పాతపట్నం: విశాఖపట్నం సింహాచలం వరహాలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గోడ కూలి ఏడుగురు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందస్తు చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ ఘోర ఘటన చోటు చేసుకుందన్నారు.

రెడ్డి శాంతి, మాజీ ఎమ్మెల్యే

చేరుకున్న పాఠ్య పుస్తకాలు

పాతపట్నం : మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఎంఇఒలు ఎం.గోవిందరావు, సిహెచ్.తిరుమలరావు గురువారం తెలిపారు. సమగ్ర శిక్షా అభియాన్ సభ్యులతో కలిసి తరగతుల వారీగా సరిచేసి పంపిణీ చేస్తామన్నారు. పాఠశాలలు తెరిచే నాటికి పుస్తకాలు సరఫరా చేస్తామని తెలిపారు.

ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

ఇచ్ఛాపురం : మండలంలోని పురుషోత్తపురం ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేశామని ప్రిన్సిపాల్ దుంపల వైకుంఠరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్షలు నిర్వహించామన్నారు. స్కూల్ నోటీసు బోర్డులో మెరిట్ లిస్టు ఉంచామన్నారు. బుద్దా నవ్యశ్రీ 88 మార్కులతో ప్రథమ స్థానం, బుద్దా నవీనశ్రీ 85 మార్కులతో ద్వితీయ స్థానం, ఉప్పాడ కుసుమ 82 మార్కులతో తృతీయ స్థానం సాధించారని అన్నారు. రూల్స్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ ప్రకారం, కలెక్టర్, డిఇఒ అనుమతి పొందిన తర్వాత ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు వారి రిజర్వేషన్ ప్రకారం తరగతి ధ్రువీకరణ పత్రం నకలు కాపీ తయారు చేసుకోవాలన్నారు.

వేసవి శిక్షణకు స్పందన

మందస: గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని బహడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మేడే సందర్భంగా వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించామని హెచ్‌ఎం ఈగల శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరానికి 60 మంది విద్యార్థులు హాజరయ్యారని, సబ్జెక్టు నిపుణులు సాలిన రామారావు, దాసరి ఈశ్వరరావులు బోధించనున్నారని అన్నారు. గణితపై పట్టు సాధించడానికి పసుపురెడ్డి కాంతారావు, సాలిన శ్రీహర్ష, శాలిన శిరీష గణితం బోధిస్తారన్నారు. 30 రోజుల శిక్షణ అనంతరం టాలెంట్ టెస్ట్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సాలిన ఉమాపతి, ఎంపిటిసి మాజీ సభ్యులు సాలిన మాధవరావు, క్యాషియర్ రాపాక కేశవరావు, సాలిన జానికిరావు, కర్రి లక్ష్మీనారాయణ, పాలిన దేవరాజు, జోగారావు, ఉపాధ్యాయులు సార భాస్కరరావు, కుత్తుం ప్రకాశరావు పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

ఆమదాలవలస: పర్యావరణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సర్పంచ్ మామిడి దమయంతి అన్నారు. గురువారం మండలంలోని తురకపేటలో ఇంటింటికి రెండు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను ఇంటి వద్ద వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతన్నారు. తడి, పొడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీతో వ్యవసాయ అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యదర్శి హిమబిందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

ఇచ్ఛాపురం : ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం పరిరక్షింకోవచ్చు అని తెలిపారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పుర నాయకులు కమిషనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర తది తరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి కృషి

బాలకృష్ణ, తహశీల్దార్

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కె.బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రజలు, రైతులు సహకారంతో ముందుకెళ్తామన్నారు. కర్లెమ్మ పంచాయతీలో రీ సర్వేలో తప్పుగా ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారం అవసరమన్నారు.

అభినందిస్తున్న కరుణకర్ గుప్త

మెడికల్ షాపుల మండల అధ్యక్షునిగా మధు

పాతపట్నం : మండలంలోని 101 మెడికల్ షాపులకు మండల అధ్యక్షునిగా కలవర మధుసూదన్‌ను ఎన్నుకున్నారు. ఇటీవల జిల్లా మెడికల్ షాపుల యూనియన్ ప్రెసిడెంట్ కరుణాకర్ గుప్త ఆధ్వర్యాన సమావేశం నిర్వహించారు మండలంలోని మెడికల్ షాపుల యాజమాన్యాలు అందరూ కలిసి ఏకగ్రీవంగా మధుసూదన్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ కరుణాకర్ గుప్తా తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటానని, ఎటువంటి అవసరంలోనైనా నన్ను నేరుగా కలవవచ్చునని మండల మెడికల్ షాపుల యాజమానులకు తెలియజేశారు.

ఆంగ్లంపై పట్టు ఉండాలి

టెక్కలి : మారుతున్న కాలంలో సమాజంలో జీవనానికి ఆంగ్లం అవసరమని, విద్యార్థి దశ నుంచే ఆంగ్లంపై పట్టు సాధించాలని ఎస్.రవికుమార్ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవంలో భాగంగా గురువారం ఆంగ్లంపై అవగాహన ఎంత అనేదానిపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జీవితంలో ఆంగ్లం ప్రాముఖ్యత సంపాదించుకుందో తెలిపారు. అనంతరం విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. గ్రంథాయాధికారి బి.రూపావతి ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో మురళి, అమ్మనమ్మ పాల్గొన్నారు.

'ముగ్ధ'.. మందారం

రెండు వర్ణాల మందారం

పూజా కార్యక్రమాల్లో విరివిగా ఉపయోగించే మందార పూలు ఎరుపు, పసుపు, తెలుపు తదితర రంగుల్లో ఉంటాయి. అయితే ప్రగడపుట్టుగలోని పూడి సత్యనారాయణ నివాసంలో గురువారం వికసించిన ఓ పసుపు మందారం రెండు వర్ణాలతో ఆకట్టుకుంది. మందారానికి ఓవైపు పసుపు, మరో వైపు ఎరుపు రంగులతో చూసేందుకు ముగ్ధ మనోహరంగా కనిపిస్తోంది. దీనిపై స్థానిక ఉద్యాన శాఖ అధికారిని సంప్రదించగా జన్యుపర లోపాలతో కొన్ని పూలలో మిశ్రమ వర్ణాలు కనిపిస్తాయని తెలిపారు.

– ప్రజాశక్తి, కవిటి

ఆదుకోవాలని రైతుల వినతి

వినతి పత్రం అందిస్తున్న రైతులు

ప్రజాశక్తి- కవిటి

వర్షాభావ పరిస్థితులకు తోడు చుట్టుముడుతున్న చీడపీడలతో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, ముఖ్యంగా ఎర్రముక్కు, నల్లముక్కు, కొమ్ము పురుగు, గ్యానో డెర్మ, తెల్లదోమ కొబ్బరిని అతలాకుతలం చేస్తున్నాయని ఉద్యానవన పంటల రైతులు వాపోయారు. అధికారులతో సమన్వయం చేసి ఉద్యానవన పంటల పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. మండలంలోని రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. విప్ స్పందిస్తూ... సమస్య తన దృష్టిలో ఉందని, ఇప్పటికే దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడానని తెలిపారు. త్వరలో మరోసారి దీనిపై అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో రైతులు బల్లెడ కృష్ణారావు, బెందాళం విజయ్ కృష్ణ, బల్లెడ జయప్రకాష్, దట్టి దాలయ్య, పండి దేవేంద్రమూర్తి, పులకల శ్రీరాములు, పొందల కృష్ణారావు, బార్ల చినబాబు, బెందాళం తిరుమల కుమార్, వజ్జ గోపి, మాదిన రామారావు, ఈపిరి వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

పలాస : వేసవి దృష్ట్యా ఆర్‌డిఎస్ఎస్ స్కీమ్‌లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ చినబడాం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో పెంటిభద్ర, జయరామచంద్రపురం, పద్మనాభపురం, పాత జాతీయ రహదారి, తాళభద్ర, నీలా పురం, నర్సిపురం, రైల్వేగేట్ డౌన్, పెసరపాడు, చినబాడాం అంతరకుడ్డ, రాజపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సిబ్బందికి సమకరించాలని విజ్ఞప్తి చేశారు.

కవిటి: 132 కెవి పలాస ఎస్ఎస్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రాజపురం, కవిటి, బొరివంక 33/11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు సబ్‌స్టేషన్ నిర్వహణ పనులు నిమిత్తం శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఎఇ జి.వి.రమణ తెలిపారు. వజ్రపుకొత్తూరు, నువ్వలారేవు, బెండి, పల్లివూరు, నగరంపల్లి, మంచినీళ్లపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జీడి పరిశ్రమల సంఘం కోశాధికారిగా వినయ్

పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు

పలాస : పలాస పారిశ్రామికవాడ ప్రాంతంలో గురువారం నూతన కోశాధికారి పదవి కోసం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలాస పారిశ్రామికవాడ జీడీ ఉత్పత్తిదారుల సంఘం కోశాధికారిగా కొంచాడ వినయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కోశాధికారిగా పనిచేసిన శాసనపురి శ్రీనివాసరావు మృతి చెందడంతో నూతన కోశాధికారిగా వినయ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వినయ్‌కు అధ్యక్ష, కార్యదర్శులు మల్లా రామేశ్వరావు, తూముల శ్రీనివాసరావు, తాళాసు నరసింహమూర్తి కె.వి గోపాల్ తెలిపారు.

సేవలే గుర్తింపును తీసుకొస్తాయి

సన్మానిస్తున్న డిఎస్‌పి వి.వి.అప్పారావు

వజ్రపుకొత్తూరు: ఉద్యోగికి తాను ప్రజలకు చేసిన సేవలే గుర్తింపు తీసుకొస్తాయని కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగ విరమణ పొందిన ఎఎస్ఐ నూక అప్పలనాయుడు దంపతులకు గురువారం రాత్రి దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసుల విధినిర్వహణ కత్తిమీద సాము లాంటిది అన్నారు. ప్రజాలతో స్నేహపూర్వక పోలీసింగ్ చేస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించడం మన భాధ్యత అన్నారు. సన్మానగ్రహీత మాట్లాడుతూ 36 ఏళ్ల పోలీస్ జీవితాన్ని తోటి సిబ్బంది, అధికారులు, కుటుంబ సభ్యులు సహకారంతో పూర్తి చేశానని అన్నారు. కార్యక్రమంలో కాశీబుగ్గ గ్రామీణ సిఐ తిరుపతి, ఎస్ఐ బుడుమూరు నిహాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఆకట్టుకున్న కాశ్మీర్ సోయగం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

కాశ్మీర్ లోయల పచ్చదనం, రకరకాల పూలతో నిండి పర్యాటకులను ఆకట్టుకుంటున్న రీతిలో రూపొందించిన ఎగ్జిబిషన్‌ను నగరంలోని పిఎస్ఎన్ఎన్ స్కూల్ వెనుక గల ప్రైవేటు మైదానంలో ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పిల్లలు, పెద్దలకు వినోదాన్ని అందించేందుకు ఇటువంటి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎగ్జిబిషన్‌లోకి ప్రవేశించిన వెంటనే ఓ సరికొత్త అనుభూతి కలుగుతుందని, చిన్నారులకు, పెద్దలకు ఆకట్టుకునే విధంగా ఎగ్జిబిషన్‌ను రూపొందించారన్నారు. వేసవి సెలవులు కావడంతో నగర వాసులకు ఇటువంటి ఎగ్జిబిషన్‌లు ఉల్లాసాన్ని, ఆహ్లాదాన్ని పంచుతాయన్నారు. విద్యార్థుల్లోనూ విజ్ఞానం పెంపొందించు కోచ్చన్నారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు ప్రసాద్, అరుగుల తారక్‌తో పాటు రాయితీ చంద్రశేఖర్, పైల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిర్వహిస్తున్న క్విజ్ పోటీలు

చిన్నారులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం చిన్నారులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు రిసోర్స్ పర్సన్‌గా ఉపాధ్యాయులు తంగి ఎర్రమ్మ పాల్గొని పర్యవేక్షించారు. ఈ పోటీలతో పాటు విద్యార్థులకు పంచతంత్రం వంటి నీతికథలు చదివించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార రాజా, డిప్యూటీ లైబ్రేరియన్, వి.వి.జి.ఎస్.శంకరరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ పి.వి.భాస్కర రాజా, వరలక్ష్మి, రామమోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

శ్రీకాకుళం : నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన ఉచిత మజ్జిగ పంపిణీ చేపట్టారు. వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కళాశాలకు వచ్చి వెళ్లే వారి కోసం ఉచితంగా మజ్జిగ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కణితి శ్రీరాములు, క్లబ్ కో-ఆర్డినేటర్ శాసప్పు జోగినాయుడు, సభ్యులు గుడ్ల జగ్గారావు, ఉమా మహేశ్వరరావు, గేదెల లక్ష్మీ, వాసంతి, ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, బివి రవిశంకర్, ఎస్. సంజీవరావు, వాసుదేవరావు, జగన్నాథ నాయుడు, డాక్టర్ జి.నారాయణరావు, ఎస్.ఉపేంద్ర పాల్గొన్నారు.